తెలుగు తేజాలు



Dr.Prem Reddy




Article

Interview video (Free)



V.L. Indira Dutt Article



Pingali Prabhu



## Dr.Ramulu Dasoji Garu

### డాక్టర్ రాములు దాసోజీగారు



డాక్టర్ రాములు దాసోజీగారు నల్లగొండ జిల్లాలో జన్మించారు ఆయన విద్యాభ్యాసం నల్లగొండ, వరంగల్, సూర్యాపేటలో సాగింది. ఆయన హైద్రాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజ్‌లో కూడా చదివారు. 1975లో ఎం.బి.బి.ఎస్. పూర్తి చేసారు. ఆ తర్వాత అదే సంవత్సరం ఆయన మెడికల్ ఆఫీసర్‌గా జమైకాకి వెళ్ళారు ఆ తర్వాత 1981 జనవరిలో ఇంగ్లండ్‌కి వెళ్లారు అక్కడ జనరల్ ప్రాక్టీషనర్‌గా ఉన్న అతను 1986లో నలుగురు పార్టనర్స్‌తో కలిసి సొంతంగా ఓ ప్రాక్టీస్‌ని ఓపెన్ చేసారు.

ఇలా అంచెలంచెలుగా ఎదుగుతూ ఇంగ్లండ్‌లో తన సేవలను కొనసాగిస్తున్న డాక్టర్ రాములు గారు ఇంగ్లండ్‌లోని తెలుగు వారికి అనుసంధానంగా ఓ అసోసియేషన్‌ని స్థాపించారు. ఇంగ్లండ్ చాలా పెద్ద నగరం. అక్కడ తెలుగు వారు కూడా చాలామందే ఉంటారు. అక్కడి తెలుగు వారందరితో కలిసి స్థాపించిన ఆ అసోసియేషన్ పేరు 'తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్'. రెండు సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ స్పీకర్ శ్రీకె.ఆర్. సురేష్‌రెడ్డి, ఎం.పి. మధుయాష్కిలచే అసోసియేషన్ ప్రారంభించారు. అక్కడ తెలుగువారికోసం యురోపియన్ తెలుగు అసోసియేషన్ లాంటి సంస్థలు ఉన్నా తమ సంస్థ ద్వారా అక్కడి తెలుగు వారికి మరింత దగ్గరగా ఉంటూ ఆసోసియేషన్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నో విశిష్ట సేవలు అందిస్తున్నారు డాక్టర్ రాములు దాసోజీ గారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ తరపున తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలని అందించడం, సామాజిక సేవలు చేయడం లాంటి కార్యక్రమాలని దిగ్విజయంగా చేసుకుంటూ ముందుకి వెళుతున్నారు.




the joy of quiet...

like the calmness of the lake